వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 14 డిసెంబర్ 2023

## ముసాయిదా ఓటర్ల జాబితా తప్పులు లేకుండా చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



రాయచోటి,డిసెంబర్13, ప్రభాత వార్త

ముసాయిదా ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో బాగంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా బుధవారం ఉదయం జంక్ ఓటర్ల జాబితా మరియు ఒకే నెంబర్ మీద పది అంతకన్నా ఎక్కువ ఓటర్లు జాబితా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జెసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఈ సమీక్షలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంక్ ఓటర్ల తొలగింపుతో మరియు ఒకే నెంబర్ మీద పది అంతకంటే ఎక్కువ ఓటర్ల జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఒకే ఇంటి నెంబర్ మీద 10 అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితా పెండింగ్‌లో లేవని జంక్ ఓటర్ల జాబితాలో పరిశీనలో ఉన్న మిగిలిన జాబితాను 16వ తేదీ లోపల పూర్తి చేస్తామని తెలిపారు.

## డిప్యూటీ సీఎం కడపను అమ్మేశారు

### - టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 13, ప్రభాతవార్త




డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా కడప నగరాన్ని అమ్మేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నన్ను ఏమి అభివృద్ధి చేశాదని అంజాద్ బాషా ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. నేను ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు నువ్వు ఎమ్మెల్యేవి మరీ నువ్వు ఎమ్మెల్యే అయ్యి కూడా చిన్న సమస్యపైన పోరాటం చేశావా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన ఓటమి తప్పదని ఆయనకు భయం పట్టుకుందన్నారు. కడప నగర అభివృద్ధికి రూ.2.50వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టాఇవో స్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ప్రజల ఇళ్ల నివాసాలు ఏండే చోట కనీసం రోడ్లు అయినా వేశారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయమన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



కడప డిసెంబర్ 13, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వం లో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...34వ డివిజన్ నసీమ సుల్తానా ఇంచార్జి అక్బర్ అలీ ఆధ్వర్యంలో అగాడి వీధి, అబ్దుల్ నబీ వీధి సచివాలయం పరిధిలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) రోడ్డు నుండి ప్రారంభించారు 146 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 34 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభుత్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే వారికోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు. చివరిగా మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి రూ, 20 లక్షల అంచనా వ్యయం తో 2 రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏస్. బి. అంజాద్ బాషా చేతుల మీదుగా భూమి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 34 వ డివిజన్ కార్పొటర్ నసీబా సుల్తానా, ఇంచార్జి అక్బర్ ఆలీ, ఇతర కార్పొరేటర్స్ వెల్లాలా రామకృష్ణ రెడ్డి, కమల్ బాషా, మార్కెట్ యార్డు చర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, జయచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, చెక్లెట్ గౌస్, మహమ్మద్ ఖాలీక్ అలీ ఖాన్, అబ్దుల్ రౌఫ్, పస్తం అంజి, బాదుల్లా, ముని శేఖర్ రెడ్డి, షఫీఉల్లా, మహిళా నాయకురాల్లు, టివి సుబ్బమ్మ, నసీమ సుల్తానా, మరియ, పర్వీన్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్టుబడి సాయం అందించి ఆదుకోండి

- పంట చేతికొచ్చింది లేదు.. చేయూతనివ్వండి
- చిన్నమండెం మండలంలోని బోనమల గ్రామంలో పర్యటించిన కేంద్ర కరువు బృందం
- కరువు బృందానికి రైతులు, జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డితో కలిసి విన్నవించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





చిన్నమండెం, డిసెంబర్ 13(ప్రభాతవార్త):

ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులను ఎపుడూ చూడలేదు.. విత్తనం నాటిన నుండి వర్షం జాడలేదు.. అరకొర పెట్టిన పంటలు నిలువునా ఎండిపోయాయి.. రైతులను ఆదుకోవాలని చిన్నమండెం మండలం బోనమల గ్రామంలో పర్యటించిన కేంద్ర కరువు బృందానికి రైతులు జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి విన్నవించారు. బోనమల గ్రామ నూతన సచివాలయ భవనంలో తొలుత పంట నష్టాల ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర కరువు బృందం తిలకించారు. అనంతరం కేంద్ర కరువు బృందం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా రైతులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చిన్నమండెం మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు తెలిపే ఫోటోల ద్వారా వివరించారు. వర్షపాత నివేదికలను వివరించారు. బోనమలకు చెందిన రైతులు కృష్ణమ్మ, రాజారెడ్డి, రెడ్డప్పలు తాము పండించిన వేరుశనగ, వరి పంటలు నష్టపోయిన విధానాన్ని వివరించారు.కరువు బృందానికి అధికారుల నివేదికలు: వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలత మాట్లాడుతూ రాయచోటి డివిజన్‌లో 7 వేల హెక్టార్ల భూములలో సాధారణ సాగు కావాల్సి ఉండగా 2450 హెక్టార్లలో పంటలు వేయడం జరిగిందని 835 హెక్టార్లలో వరి పంట దెబ్బతిందన్నారు. ఉద్యాన పంటలు కూడా చిన్నమండెం మండలంలో బాగా దెబ్బతిన్నాయని ఉద్యాన వన శాఖాదికారి తెలిపారు. పశుసంవర్ధక శాఖ డీడీ గుణశేఖర్‌పిళ్లై మాట్లాడుతూ రోజుకు 20 వేల లీటర్ల పాలు చిన్నమండెం మండలంలో సేకరణ జరుగుతోందన్నారు. ఉపాధి పథకం కింద మండలంలో 8124 జాబ్‌కార్డులు ఉన్నాయని 7150 కార్డులు ఆక్టివ్‌లో ఉన్నాయని, వంద రోజుల పనిదినాలకు 286, 80 పనిదినాలకు 1288, 50 పనిదినాలకు 1916 జాబ్‌కార్డులు చేయడం జరిగిందని ఏపీఓ తెలిపారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో గ్రామాలలో తాగునీటి సమస్యలను పలు గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్నారని ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రభుత్వాలు స్పందించి కరువు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. ఇటీవల వచ్చిన తుఫాను ప్రభావం కూడా నియోజకవర్గంలో ప్రభావం చూపలేదన్నారు. అనం తరం జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నాయకుడు బాబురెడ్డి, తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీఓ దివ్య, ఏఓ గీత, కోఆప్షన్ మెంబర్ గౌస్ సాబు, ఎంపీటీసీలు వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, సర్పంచులు లోకేశ్వరరెడ్డి, అఫ్రోజ్, రైతులు శ్రీనివాసులు, క్రిష్ణ, సుబ్బమ్మ, చిన్నపాపిరెడ్డి, జయన్న, రామ మోహన్‌రెడ్డి, వెంకటరమణ, వైసీపీ నాయకులు చంద్రపాల్‌రెడ్డి, జేసీపీ శేఖర్, అమర కాంత్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, గురివిరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపడుతున్నాం

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప డిసెంబర్ 13, ప్రభాతవార్త



ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జేసీ గణేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ తుషార్ డూడీ, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫామ్-6కు సంబంధించి మొత్తం 46,732 దరఖాస్తులు రాగా, 28,361 క్లెయిమ్స్ ఆమోదించగా, 2,771 క్లెయిమ్స్ రిజెక్ట్ చేయడం జరిగిందని, 15,596 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయని, ఫిర్యాదులను విచారణ చేయడం జరుగుతుందని, వాటిని పరిశీలన చేసి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఫామ్-7కు సంబంధించి 44,444 క్లెయిమ్స్ రాగా, 31,166 క్లెయిమ్స్ ఆమోదించగా, 2,814 క్లెయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ ఉన్న 10,464 క్లెయిమ్స్ ను పరిశీలన చేయడం జరుగుతొందని... ఫామ్-8కు సంబంధించి 41,523 క్లెయిమ్స్ రాగా, 30,254 క్లెయిమ్స్ ఆమోదించగా, 1,583 క్లెయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ ఉన్న 9,686 క్లెయిమ్స్ ను పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను 26వ తేదీలోపు విచారణ చేసి పరిష్కరించి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదుల విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును తొలగించకుండా చూస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియ జేయాలన్నారు. ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టరేట్ లు కౌసర్ భాను, ప్రత్యూషా, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్ర కాదది...బలవంతపు యాత్ర...

## ప్రభుత్వ విధానాలపై విరుచుకు పడ్డ.మేడా విజయశేఖర్ రెడ్డి...

రాజంపేట,డిసెంబర్,13,ప్రభాతవార్త



వై.సీ.పీ.ప్రభుత్వం గత మంగళవారం,రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులతో చేపట్టిన సామాజిక, సాధికారబస్సు యాత్ర ప్రజల పట్ల బలవంతపు యాత్రని, రాజంపేట టీ.డీ.పీ నాయకుడు మేడా విజయశేఖర్ రెడ్డి దుయ్య బట్టారు. బుధవారం ఆయన తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.వై.సీ.పీ ప్రభు త్వం గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదన్నారు.ఈ ప్రభుత్వం తో పేద ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అన్ని,ఇన్ని కాదన్నారు.ఇప్పుడు మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు, ప్రజలను మోసగిస్తూ ఇలాంటి బలవంతపు సామాజిక,సాధికార బస్సు యాత్ర పేరుతో బలవంతపు శవ యాత్ర చేస్తుం దన్నారు. ఈ యాత్ర కోసం ప్రభుత్వ అధికారులు వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వత్తిడి చేసి బస్సు యాత్ర సమావేశానికి రాకుంటే, పింఛన్లు, ఉద్యోగాలు ఊడతాయని జనాలను తోలాలని అధికారులు, ఎమ్మెల్యే ఆదేశాల మెరకు నిర్దిష్టమైన ఆదేశాలిచ్చారన్నారు. ఇదే కాకుండా జనాలను తరలిం చేందుకు, ప్రయివేటు బస్సులను,పాఠశాలల బస్సులను బలవంతంగా తెచ్చి జనాలను యాత్రకు తరలించారన్నారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ జామ్ అయిపోయి, ప్రజలు గంటల తరబడి ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ పార్టీ ఎన్నికు యుక్తులు పన్నిన రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. తనకు బొందులో ఊపిరి ఉంటే వచ్చే ఎన్నికలలో రాజంపేటలో వై.సీ.పీ పార్టీని గెలవనివ్వనని మేడా విజయశేఖర్ రెడ్డి శపదం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్కు అభివృద్ధికి రూ.5.20కోట్లు మంజూరు

## - ప్రిన్సిపల్ కన్సర్‌వేటర్ మధుసూదన్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 13, ప్రభాతవార్త


ప్రొద్దుటూరు రాజీవ్‌గాంధీ పార్కుకు సంబంధించి రూ.1.20కోట్లు, జమ్మలమడుగు పొన్నతోట పార్కుకు రూ.2కోట్లు, బద్వేలు పార్కుకు రూ.2కోట్లు మంజూరైనట్లు అటవీశాఖ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ మధుసూదన్‌రెడ్డి బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కేంద్ర అటవీశాఖ నుంచి వైఎస్ఆర్ జిల్లాకు ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, బద్వేలు పార్కుల అభివృద్ధికి రూ.5.20 కోట్లు మంజూరు చేశారని ఈ పార్కులో మహిళలకు మరుగుదొడ్లు, జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకు నేందుకు అన్ని రకాల పరికరాలు వసతులు సమకూరుస్తామని ఆయన అన్నారు. ఈ పార్కు అభివృద్ధికి స్థానిక ప్రముఖ వైద్యులు పాతకోట శ్రీనాథ్‌రెడ్డి సహకరిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సందీప్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, గురుప్రభాకర్, సీఎఫ్ రామకృష్ణ, సబ్ డీఎఫ్వో పాల్గొన్నారు.



## గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

బ్రహ్మంగారిమఠం, డిసెంబర్13 ప్రభాతవార్త

గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు తీర్చే వరకు నిరవదిక సమె ్మ కొనసాగిస్తామని కందిమల్లాయపల్లె హెడ్‌పోస్టాపీసు బయట సమ్మెకు దిగారు. ఈ సమ్మెలో గ్రామీణ తపాల ఉద్యోగులైన రమణ, నాయుడు ,రాందాస్, పీరయ్య, బాలక్రిష్ణారెడ్డి, గణేష్, జగన్, నాయబ్ రసూల్, నాగేశ్వరిలు పాల్గొన్నారు. వారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు సరైన వేతనాలు, సర్వీసు ఇంక్రిమెంట్లు, సివిల్ స్టేటస్, వైద్యసదుపాయం న్యాయమైన కోర్కెలు అడుగుతున్నామే తప్ప, ఇతర కోర్కెలు కోరడం లేదని, ఏళ్ల తరబడి చాలీచాలనీ జీతంతో కుటుంబాలు నెట్టుకొస్తున్నామని ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఆలోచించి మా గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నిరవధిక సమ్మె ఎన్ని రోజులైనా చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.




రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా .. 2లో

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం...2లో

తుఫాన్ బాధితులను ఆదుకోండి ... 2లో

ఏపీఎండిసి ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి .. 2లో

## ట్రాన్స్‌ఫార్మర్‌కు అగ్నిప్రమాదం



కడప క్రైం, డిసెంబరు 13, ప్రభాతవార్త

కడప నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు ఆర్టీసీ రీజనల్ వర్క్‌షాప్ నందు గల ట్రాన్స్‌ఫార్మర్ అగ్నిప్రమాదానికి బుధవారం గురైంది. సమాచారం అందుకున్న కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరు కొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ బాగా బాయిల్ కావడంతో మంటలు చెలరేగాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

## విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా ధర్నా:

మైదుకూరు డిశంబరు 13, ప్రభాత వార్త

పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మైదుకూరు భీజెపి కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు ఆద్వర్యంలో నేటి ఉదయం 9:30లకు నంద్యాల రోడ్డు సబ్ స్టేషను నందు అసెంబ్లీ స్థాయిలో దర్నా నిర్వహించడం జరుగుతుందని తెనిపారు. ఈ దర్నా కార్యక్రమానికి మాజీమంత్రి ఆదినారాయనరెడ్డి.జిల్లా అధ్యక్షులు వంగళ శశి భూషణ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. భిజెపి నాయకులు, కార్యకర్తలు హాజకావలసినదిగా కోరారు.

## ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు డిసెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నంద్యా ల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక 40వ వార్డులో మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహిం చిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బుర్రసాధుమఠం ప్రాంతంలో ప్రతి ఇంటికి వెల్లి తెలుగేదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ప్రజలకు వివరిం చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, తేదేపా రాష్ట్ర కార్యదర్శి బచ్చల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, తేదేపా పార్లమెంచాపట్ సెక్రటరీ సిద్ధారెడ్డి, నాగమునిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మున్సిపల్ మాజీ చైర్మెన్ చౌడం వెంకట కొండయ్య, మాజీ కౌన్సిలర్ బోగా వీరయ్య, వద్దిబాలుడు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌తోనే సాధ్యం

### మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్



ప్రొద్దుటూరు డిశెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టా రని, భవిశ్యత్తులో అవి అమలు కావాలంటే తిరిగి సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించు కోవా ల్సిన అవసరం ఉందని ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్ అన్నా రు. బుధవారం ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిం చిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సీఎం జగన్‌చేస్తున్న సంక్షేమపథకాల వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం వైకాపా పార్టీ జెండాను వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్య క్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రమణా రెడ్డి, కన్వీనర్లు ప్రకృతి వెంకటరమణ, బంక చిన్నాయపల్లె రాజేష్ స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వైద్యాధికారం

### చోద్యం చూస్తున్న ఆ శాఖ అధికారులు

చాపాడు, డిశెంబర్ 13, ప్రబాతవార్త



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఆర్ఎంపీ వైద్యులు పుట్టగొడుగుల్లా వెలువడటంతో పాటు, కనీస అర్హత పత్రాలతో పాటు, సౌకర్యాలు ఉండవు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మిం చిన డాక్టర్ ఫీజులు మందు బిల్లల ఛార్జీలు, వెరసి బాలకార్మిక చట్టానికి వ్యతిరేకంగా పని చేయించుకుంటున్న బాలకార్మిక వైధ్యాధికారం ఇంత జరుగు తున్న పట్టించుకోని ఆ శాఖ అధికారులు కన్నెత్తిచూడకపోవడం గమనార్హం. వివరాల్లోకి వెలితే బాలకార్మిక చట్టం ప్రకారం 18సంవత్సరాలలోపు వయస్సు ఉన్న బాల బాలికలను పనిలో ప్రోత్సహించడం చట్టరిత్యా నేరం అలాంటిది ఏకంగా ప్రాణాలతో చెలడాటం ఆడే వైద్యవిభాగంలో కనీస అవగాహణ లేని పిల్లలతో వైద్యం చేయించడం ఎంత విడ్డూరమో, అయిన వైద్యాధికారులు ప్రైవేటు వైద్యశాలలపై కన్నెత్తి చూడకపోవడంతో ఇలాంటి సంఘటనలు మండల కేంద్రంలోని ఆర్ఎంపీ వైద్యశాలలో జరిగిన వైద్యాధి కారులు పట్టించుకోవడం లేదు, ఇప్పటికైన అధికారులు స్పందించి తగు జాగ్రత్త లు చర్యలు చేపడితే ప్రాణహాని నుండి కాపాడవచ్చు అని ప్రజలు కోరుతున్నారు.

## పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం

రాయచోటి,డిసెంబర్13, ప్రభాత వార్త :

బుధవారం అన్నమయ్య జిల్లాలోని బికొత్తకోట, తంబళ్లపల్లె, గుర్రం కొండ, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, మండలాల్లో ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,ఇంటర్ మినిస్ట్రీరియల్ టీం సభ్యులు డాక్టర్ కె.పొన్నుస్వామి, మహేష్ కుమార్, కైలాష్ శుక్లాలు కరువు వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్య టించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది కరువు వల్ల 15593 హోక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు రిపోర్టు పంపడం జరిగిందన్నారు. ఇందులో వేరుశనగ, వరి, మెక్క జొన్న, కంది పంటకు నష్టం వాటిల్లిందని ఇందులో ఎక్కువగా వేరుశనగకు పంట నష్టం జరిగి నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కరువు బృందం పంట నష్టానికి గల కారణా లను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేధిక పంపేందుకు జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు. పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ తప్పకుండా నష్టపరి హారం ఇవ్వడం జరుగుతుందని ఒక్కడ రైతులందరూ ఏఏ పంటలు ఎన్ని ఎకరా లలో వేసి నష్టపోయారో స్పష్టంగా తెలియజేయాలన్నారు. అనంతరం అధికారు లు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కరువు బృందం సభ్యులు పరిశీలించారు.

**పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలి : ఎమ్మెల్యే గడికోట**

జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించి సాయం అందిం చాలని ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని రైతులను ఆదు కోవాలని జిల్లాలో పర్యటించి కరువు బృందాన్ని వారు కోరారు. విత్తనం విత్తిన నాటి నుండి వర్షం జాడలేదు. అరకొర పెట్టిన పంటలు నిలువునా ఎండి పోయా యి. బోనమల గ్రామ సచివాలయం ఎదుట పంట నష్టాల ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర కరువు బృందం సభ్యులు తిలకించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ దేవనాధ్ రెడ్డి రాయచోటి నియోజకవర్గంలో కరువు పరిస్థితులను వర్షపాత నివేధికలను వారికి వివరించారు..

## సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

చాపాడు, డిశెంబర్ 13, ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా అంగన్వాడి వర్కర్లు 2వ రోజు అన్ని తహసీల్దార్‌ల కార్యా లయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఇందులో భాగంగా బుధ వారం చాపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వం అంగీకరించి తమ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ యామినీకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమం లో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, శ్రీదేవి, సరస్వతితో పాటు పలువురు ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం




ప్రొద్దుటూరు డిశెంబర్ 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ 21వ వార్డు 24వ సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మి దేవి నాగరాజు,వైసీపీ పట్టణ అధ్య క్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునందలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాష్ట్రం లో సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని వారు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆర్థిక అభి వృద్ధికై మహిళల ఖాతాలలో నేరుగ సంక్షేమ పథకాల ద్వారా నగదు జమ చేశారన్నారు. డ్వాక్రా మహిళల రుణాల మాఫీ, విద్యావిధానంలో సమూలమైన మార్పులు, ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు ఆరోగ్యభద్రత కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. సంక్షేమ పథకాలు అన్నింటిని అమలుచేయాలంటే తిరిగి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని గెలిపించు కోవాల్సిన భాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జులు హిదాయత్, నరసింహులు, మున్సిపల్ అధికారులు, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు భరోసా



ప్రొద్దుటూరు, డిశెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల భవిశ్యత్తుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పి స్తారని ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికరెడ్డి, సోదరి హరితరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం ప్రొద్దు టూరు మండలంలోని శ్రీనివాసపురం, గోపవరంలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రజాసంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లెల భాస్కర్‌రెడ్డి, గురివిరెడ్డి, వెంకటేష్ యాదవ్, కాల్వకట్ట కిట్టు, పుల్లయ్య, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటిశ్రీనివాసులు యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, కెవి కృష్ణారెడ్డి, హోటల్ మధు, ప్రొద్దుటూరు పట్టణం బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, మార్తల ప్రతాప్‌రెడ్డి, మజీద్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసనకు మద్దతుగా సంఘమిత్ర అధ్యక్షులు

బద్వేలు ,డిసెంబర్13 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగనవ్డాఈ కార్యకర్తలుఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బద్వేలులో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యకమ్రానికి సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మద్దతుగా నిలిచారు. లేబర్ యాక్ట ప్రకారం వారి సమస్యలు తీర్చకపోవడం బాధాకర మన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో అంగ న్వాడి టీచర్లు బుద్ధిచెబుతాన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ అధ్యక్షులు నాగార్జున, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన అంగన్వాడి వర్కర్ల సమ్మె

మైదుకూరు డిశంబరు 13,ప్రభాత వార్త



ఆంధ్రప్రదేశ్ లో అంగన్వాడి వర్కర్స్ నిరవధిక సమ్మె బుధవారం నాటికి రెండవ రోజుకు చేరింది, ఈసందర్బంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్‌లు స్థానిక సిడిపిఒ కార్యా లయం నందు దీక్షలో కూర్చు న్నారు, ఈసందర్బంగా ఎపి ప్రగతి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ అసోసియేసన్ అధ్యక్షులు గంగాభవాని మాట్లా డుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, అంగన్వాడిల అందరికి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చెయాలని, రిటైర్మెంట్ బెనిపిట్ 5లక్షలు ఇవ్వాలని, జీతంలో సగం పెన్సన్ ఇవ్వాలని,మీని సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలని,వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని,ఎప్.ఆర్.యస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్లు పాల్గోని ప్రభుత్వానికి వ్యతిరెకంగా నినాదాలు చెశారు.

## అవినీతి నిర్మూళనకై ప్రజలకు అవగాహణ కల్పించాలి

### గూడూరు రామచంద్ర

వేంపల్లి, డిశెంబర్ 13, ప్రభాతవార్త



అవినీతి నిర్మూళనకై ప్రజలకు అవగాహణ కల్పించాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా ఇంచార్జీ గూడూరు రామచంద్ర పిలువు నిచ్చారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక వారోత్సవాల సంధర్భంగా బుధవారం కడప జిల్లా కలెక్టర్ కార్యా లయంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ గారికి వినతిపత్రాన్ని సమర్పిం చడం జరిగింది. ఈ సంధర్బంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ అధికారుల బోర్డులు, సూచనలు ప్రజ లకు అవగాహణ కల్పించి చైతన్యవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేయాలని, సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే ఎలాంటి సేవలు అందించాలని పౌరచట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రతి కార్యాల యంలో ఫిర్యాదులు, సలహాలు పెట్టెలు పెట్టాలని కోరారు. అవినీతి చేసిన అధికారులు తిరిగి విధుల్లో కొనసాగిస్తున్నారని, మద్రాస్ ఇచ్చిన హైకోర్టు తీర్పు కాపీలను డీఆర్ఓకు అంద చేయడం జరిగింది. కార్యక్రమంలో రామలక్షుమ్మ, లక్ష్మినారాయణరెడ్డి, కొండయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రెండవ తెలుగు మహాసభలకు బొల్లు రామ్మోహన్

పోరుమామిళ్ల ,డిసెంబర్13ప్రభాతవార్త

రాజమహేంద్రవరం, గోదావరి ఇంజనీరింగ్ కళాశాలలో 2024 జరగనున్న అంతర్జాతీయ రెండవ తెలుగు మహాసభల జిల్లా ఉత్సవ కమిటి సంచాలకులుగా పోరుమామిళ్లకు చెందిన రచయిత బొల్లు రామమోహన్ ఎన్నికయ్యారు. ఈయనను ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్ నియమించారు. ఇందుకు సంబంధించి 15 మందితో జిల్లా ఉత్సవ కమిటిని ఏర్పాటు చేశారు. తెలుగుజాతీ సాహితీ సాంస్కృతిక ఆత్మగౌరం , ఆంధ్రవైభవ స్వాభిమాన చిహ్నం ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాష వైభవం విశ్వవ్యాప్తం చేసే దిశగా 2 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ అంతర్జాతీయ తెలుగుమహాసభలకు తనను రెండవసారి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా ఆవేదికపై హరి కథ, బుర్రకథ, యక్షగానం, అవధానం, పౌరాణిక నాటకం, నూతన గ్రంథ ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు.

## సమస్యలపై అంగన్వాడీల కార్యకర్తల నిరసన



ముద్దనూరు, డిశెంబర్ 13, ప్రభాతవార్త

స్థానిక ముద్దనూరు కార్యాలయం నందు బుధవారం నాడు అంగన్వాడి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ, పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన మోహన్ రెడ్డి అంగన్వాడి కార్యకర్త లు నా ఆడపడుచులని గొప్పలు చెప్పా రు, ఎన్నో హామీలు ఇచ్చారు ఓట్లు దన్నుకున్నారు. అండగా ఉంటానని అధికారం లోకి వచ్చిన జగన్ ఇప్పుడు తమను అనాథలుగా వదిలేశారు అని అంగన్వాడి సిబ్బంది ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన సుప్రింకోర్టుతీర్పు ఆధారంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చీ, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లు వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి భీమా కల్పించడం వంటి అంశాలను పరిగణలోకి తీసు కోవాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా రోజుకో కొత్తయాప్ తీపుకొని వచ్చి మాన సికంగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్ కలావతి, సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన డ్రైవర్, కండక్టర్లకు ప్రశంసా పత్రాలు



ప్రొద్దుటూరు, డిశెంబర్ 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు డిపో ఉద్యోగరిత్యా పనిచేస్తున్న ఉత్తమ సేవలందిస్తూ సంస్థకు ఆదాయం పెంచడంతో పాటు డీజిల్ ఆదా చేసిన డ్రైవర్, కండక్టర్లకు ఆర్డీఓ చేతులమీదుగా బుధవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రశంసాపత్రాలు పొందిన సిబ్బందిని అభినందించారు. భవిశ్యత్తులో సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం నందు డిపో మేనేజర్ మల్లికార్జున, అసి స్టెంట్ మేనేజర్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

### భార్యను ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో

## భర్తకు యావజ్జీవ కారాగారశిక్ష

### - రూ.1.50లక్షలు జరిమానా

ప్రొద్దుటూరు క్రైం, కడప క్రైం, డిసెంబరు 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు టుటౌన్ పీఎస్ పరిధిలో భార్యను ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో ఏ1గా ఉన్న భర్త జక్కి ప్రసాద్(30)కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.1.50లక్షలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు 2వ ఏడీజే కోర్టు జడ్జీ జీఎస్ రమేష్‌కుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు. కేసు వివరాలు.. పెనగలూరు మండ లం కొత్తపల్లెకు చెందిన మృతురాలు రాజరాజేశ్వరి(21)కి తల్లి మామదూరు వెంకట నరసమ్మ, తండ్రి యానాదయ్య 2010లో పెనగలూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చి వివాహం చేశారు. అయితే వారి మధ్య మనస్పర్థలతో విడిపోయారు. అనంతరం ఆమె ప్రొద్దుటూరులోని తన బంధువుల ఇంట్లో ఉండగా ప్రసాద్‌తో పరిచయం ఏర్పడడంతో ఇరు కుటుంబాల అంగీకారంతో కట్నకానుకలు ఇచ్చి ప్రసాద్‌తో 2016లో వివాహం చేశారు. అయితే వివాహం జరిగిన రెండు నెలల్లోనే అదనపు కట్నం కావాలని వేధింపులు చేయడంతో ఆమె ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె బంధువుల ఫిర్యాదు మేరకు అప్పట్లో 2వ పట్టణంలో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి కేసు నడుస్తూ పోలీసుల సాక్షాధారాలతో బుధవారం రుజువు చేయడంతో భర్త ప్రసాద్‌కు యావ జ్జీవ కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.1.50లక్షలు జరిమానా విధించారు. కేసుకు సంబంధించి సాక్షాధారాలతో రుజువు చేయడంతో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సిబ్బందిని అభినందించారు.

## ఏపీఎండిసి ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### - సీఐటీయూ డిమాండ్

ఓబులవారిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త

ఏపీ ఎండీసీ మంగంపేట సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ మరియు ట్రైనింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ మురళీ ఓబులేసులు అన్నారు. బుధవారం స్థానిక ఏపీఎండీసీ కార్యాలయం ఆవరణలో వందలాది మంది కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు ఏపీఎండీసీ సంస్థను కోరారు. మంగంపేట బ్రాంచ్ నందు పోరాట కమిటీ జేఏసీ యూనియన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ స్థానిక నిర్వాసితులు ఇల్లు, భూములను త్యాగం చేసి ట్రైనింగ్ కార్మికులు గాను, ఔట్‌సోర్సింగ్ కార్మికులు గాను, వేతనాలు తీసుకోవడం ఎంతో బాధాకర మని ఇప్పటికైనా ఏపీఎండీసీ సంస్థ అధికారులు పునరాలోచించి వీరిని పర్మినెంట్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రేకులకుంట వెంకటేష్, సీహెచ్ చంద్రశేఖర్, రామాంజనేయులు, శ్రీనివాసులు, పోరాట కమిటీ జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను ఆదుకోండి

### కలెక్టర్ ఎదుట ధర్నాలో భారతీయ జనతా పార్టీ డిమాండ్




రాయచోటి,డిసెంబర్13, ప్రభాత వార్త :

మౌచింగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే పంట పరిహారంతో పాటు దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్ఫా ర్మర్లు, కరెంటు స్థంభాలను పునరుద్దించాలని అన్నమయ్య జిల్లా బిజెపి ఇంచార్జి చంద్రమౌళి, అధ్యక్షుడు సాయి లోకేష్ రాష్ట్ర కిసాన్ మోర్చా హర్టికల్చర్ కన్వీనర్ మనోహన్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కిసాన్ మోర్చా కమిటీ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి కో కన్వీనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలక్టరేట్ ఎదుట మౌచింగ్ తుఫాన్ తో దెబ్బతిన్న పండ్లతోటల అన్నదాతల సమస్యలపై మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదిగా రాష్ట్ర కాసాన్ మోర్చ ఉద్యాన వన కన్వీనర్ మనోహర్ గౌడ్, జిల్లా ఇంచార్జి చంద్రమౌళి, అధ్యక్షుడు సాయి లోకేష్ జోనల్ ఇంచార్జి కె వెంకట్రామ రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ వర్మ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 30 మండలాల్లో 18 కరువు మండలాలుగా ప్రకటించారు. జిల్లా అధికారులు ఇటీవలే చౌచింగ్ తుఫాన్ ప్రభావానికి జిల్లా వ్యాప్తంగా 14 మండలాల్లో వ్యవసాయ పండ్ల తోటలు దెబ్బతిన్నట్లు అధికార యంత్రాంగం నివేధించింది. భారతీయ జనతా పార్టీ తరపున తాము కూడా దెబ్బతిన్న పంటలను పరిశీలించి అన్నదాతల సాధక బాధలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ పెద్దలకు విన్నవించామన్నారు. వారు కూడా పెద్ద మనసుతో ఏపీ రాష్ట్రానికి రూ.495.5 కోట్ల నిధులను కేటాయించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతుల పై అభిమానాన్ని చాటుకున్నారన్నారు. కేంద్రప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిధులు కేటాయిస్తే ప్రభుత్వం ఆదుకుంటామని మాటలు చెప్పి చేసింది ఏమీ లేదన్నారు. తిరుపతిలో తూ తూ మంత్రంగా నష్టపోయిన రైతు సోదరులను పరామర్శించారే తప్ప దెబ్బతిన్న పంట లను ప్రత్యక్షంగా ఎందుకు పరిశీలించలేదని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

## ఎర్రబ్యాడ్జీలతో నిరసన..

కడప వైద్యవిభాగం, డిసెంబరు 13, ప్రభాతవార్త

ఏపీపీటీడీ ఎన్ఎంయూఏ రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బుధ వారం 2వ రోజు ఉదయం ఫస్ట్ సర్వీస్ నుంచి ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపి టీ విరామ సమయంలో గేట్ మీటింగ్ కార్యక్రమంలో కడప డిపో కమిటీ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి, కడప రీజనల్ ప్రెసిడెంట్ నాగముని, రీజనల్ నాయకులు నారాయణ, సంయుక్త కార్యదర్శి దాస్, కడప డిపో నాయకులు గ్యారేజీ నాయకుల, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు.

## పిడుగురాళ్ల ఘటన బాధాకరం

రాయచోటి,డిసెంబర్13, ప్రభాత వార్త :

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు సచివా లయ శానిటేషన్ కార్యదర్శి ఆకుల అశోక్ పై దాడిని ఖండిస్తూ అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది మద్యాహ్న బోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు తీసుకురావాలని వారు కోరారు నిత్యం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్న సచివా లయ ఉద్యోగులపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా దాడికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పలువురు సీపీఎం నాయకుల బహిష్కరణ

బద్వేలు ,డిసెంబర్13 ప్రభాతవార్త :

అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్న పలువురు సీపీఎం నాయకుల బహిష్కరించినట్లు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు అన్వేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యహరి స్తున్న పార్టీ పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న షేక్ ఖాదర్‌బాష, ఆకా చంద్రశేఖర్, షేక్ మస్తాన్, స్వామిదాసులు పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిసభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విష యాన్ని పార్టీ అభిమానులు, శ్రేయో బిలాషులు గమనించాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయ కులు చిన్ని, నాగార్జున, ఓబుళరెడ్డి, రాజ గోపాల్, శంకర్ పాల్గొన్నారు.

**పేరు మార్చుకోబడినది**

I, Pabbathi Sarojamma(OLD name), c/o Pabbathi MADAN KUMAR, RESIDENT OF 45/150-3-8, Balaji nagar, KADAPA (516003) do hereby change my name to Mamidi Sarojamma (New Name). Henceforth then I may be called as Mamidi Sarojamma or M sarojamma

# అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

– ఎస్ఎం పర్వీన్ తాజ్

బి.కొత్తకోట, డిసెంబరు 13, ప్రభాతవార్త:

తల్లీ బిడ్డల సంక్షేమం కోసం పని చేసే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆమె తమ సమస్యల సాధనలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వైకాపా ప్రభుత్వ పాలన గాలికి వదిలి ప్రజా సేవ చేస్తున్న ఉద్యోగులు సమస్యలపై ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదని చివరికి మహిళా ఉద్యోగులైన అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారంలో వీరి చేతకాని తనానికి నిదర్శనంగా నిలిచినట్లు ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దిగి రాకపోతే అంగన్‌వాడీలకు అండగా నిలబడతామని హెచ్చరించారు. ఆమె వవెంట తెదేపా నాయకులు కిట్టన్న, రవికుమార్, ప్రభాకర్, పద్మనాభ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించడమే అంతిమలక్ష్యం

ఎంఎస్‌పి జాతీయ నాయకులు నరేంద్రమాదిగ



మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

ఎస్సి వర్గీకరణ సాధించడమే అంతమ లక్ష్యమని, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల జిల్లా, మండల కమిటీలను నెలలోపు వేయాలని ఎంఎస్‌పి జాతీయ నాయకులు నరేంద్రమాదిగ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణను చేస్తారనే సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. నాడు ఎస్సి వర్గీకరణకు మద్దతు తెలిపిన జగన్, చంద్రబాబులు నేడు ఎందుకు మౌనంగా ఉన్నారో సమాదానం చెప్పాలన్నారు. ఫిబ్రవరి 10న విజయవాడలో లక్షలాది మందితో మహాసభ జరుగుతుందన్నారు. పార్లమెంటు, సుప్రీంకోర్టు ద్వారా అయిన వర్గీకరణ చేయడం ఖాయమని తెలిపారు. రాష్టంలో మాలల కంటే మాదిగలు తక్కువ అనే విషప్రచారాన్ని ఎండగడుతూ మాదిగలు ఎక్కువుగా ఉన్నారని చెప్పేందుకు విజయవాడలో మహాసభ జరుపుతున్నామన్నారు. మందక్రిష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 15న దక్షణ భారతదేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమిటీలను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎంఎస్‌పి పట్టణ ఇన్‌చార్జ్ రాజా, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రవిమాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిశేఖర్, నాయకులు వేణు, కొండప్ప, బంద్రేవు రమణ, సుధాకర్, గంగాదర్, ఆర్.రమణ, గోపాల్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

సీనియర్ నాయకులు రామక్రిష్ణారెడ్డి



మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందనిన ఆపార్టీ సీనియర్ నాయకులు సింగం రామక్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీలో ఇటీవల తుఫాన్‌తో దెబ్బతిన్న వరిపంటను ఆయన సీనియర్ నాయకులు గుండాల రామచంద్రాతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట చేతికొచ్చేసమయంలో వర్షంతో దెబ్బతినడం తీవ్ర బాదకరమన్నారు. తడిసిన ధాన్యాన్ని క్వింటాళ్ళు రూ.5 వేలకు కొనాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. అదే విధంగా పంటపరిహారం ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని అయితే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రైతులు పాల్గొన్నారు.

## నీరుగట్టువారిపల్లెలో జనసేన, టిడిపి ఉమ్మడి ప్రచారం



మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా ఉమ్మడి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. 32వ వార్డులో రెండు పార్టీల నాయకులు సంయుక్తంగా తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా జనరల్ సెక్రటరీ దారం అనిత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపిని ఆదరించి గెలిపించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ నీలకంఠ, బిసిసెల్ ఉపాధ్యక్షులు మోడెం సిద్దప్ప, మాజీ సర్పంచ్ మోహన్, వినోద్, దారం హరిప్రసాద్‌లు ప్రచారంలో పాల్గొని ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ధరణి రాయల్, శంకర్, చంద్రశేఖర్, శివ, క్రిష్ణమూర్తి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాల రథసారధి జగనన్నకు విజయ సంకేతం

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి



మొలకలచెరువు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

దేశంలోనే ప్రథమంగా సంక్షేమ ఫలాల రథసారధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఘన విజయం సాధించడం ఖాయమని తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సోంపల్లిలో ఆంధ్రాకు మళ్ళీ ఎందుకు సిఎంగా జగన్ కావాలని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో తంబళ్ళపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి చారిత్రాత్మకమని అన్నారు. తంబళ్ళపల్లె మరింత అభివృద్ధి కోసం తిరిగి వైకాపా ప్రభుత్వమే రావడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్టంనలో మళ్ళీ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తంబళ్ళపల్లె నియోజకవర్గంలో రోడ్లు వేసిని ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మాదవరెడ్డి, ఎంపిపి సాయిలీలా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు రవీంద్రారెడ్డి, సర్పంచ్‌లు జయచంద్రకుమార్, చిన్నమేలక వెంకటరమనారెడ్డి, రెడ్డప్ప, రాంబాబు, రవిశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చక్రపాణినాయుడు, రామ్‌నాద్, నాయుకులు అముదాల మధుసూదన్‌రెడ్డి, విశ్వనాథ్, ఉదయకుమార్, రమణారెడ్డి, రెడ్డప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఊలపాడులో పర్యటన

రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకుపోయే పనిలో భాగంగా బుధవారం ఊలపాడు పంచాయితీ గంపనపల్లెలో పర్యటించారు. రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వైసిపి పాలన అప్పుచేసి పుప్పుకూడు అనే చందంగా ఉందన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు వ్యవసాయ లాంటి పరిశ్రమలతో ఉత్పత్తి అభివృద్ధి లాంటివి ఏమి లేనవి తెలిపారు. టిడిపి, వైసిపి పార్టీలు రెండు స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు యువకులు చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం

రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



మదనపల్లె నియోజకవర్గ రామసముద్రం మండలంలో బుధవారం జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలతో కలసి గడప గడప జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి చేరవేస్తూ గాజుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్‌రాయల్, జిల్లా జాయింట్ సెక్రటరీ సనాఉల్లా, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, రెడ్డమ్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# కూలడానికి సిద్దంగా ఉన్న బ్రిడ్జి

పట్టించుకోని అధికారులు

నిమ్మనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలోని నిమ్మనపల్లె–వాల్మీకిపురం మార్గంలో బాహుదా ప్రాజెక్టు కింద కొమ్మిరెడ్డిగారిపల్లె సమీపాన ఆర్‌అండ్‌బి బ్రిడ్జికు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిని నేడో రేపో కూలడానికి సిద్దంగా ఉంది. బాహుదా గేట్లు ద్వారా నీళ్ళు ఎత్తిన భారీ వాహనాలు ఈ మార్గంలో వెళ్ళాలి దీంతో పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# రెండవ పట్టణ ఎస్ఐగా వెంకటసుబ్బయ్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా వెంటకసుబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా నందికొట్కూర్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్యను అన్నమయ్యజిల్లా మదనపల్లె రెండవ పట్టణ ఎస్ఐగా బదిలీ చేశారు. దీంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపడుతామన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం మదనపల్లె మండలంలో చోటుచేసుకొంది. తాలూకా సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణ శివారులోని తట్టివారిపల్లె చెరువు వద్ద 35నుంచి 40ఏళ్ళ వయస్సు కలిగిన మహిళ మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలాన్ని సిఐ శేఖర్ పరిశీలించారు. మృతదేహం కుళ్ళి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు తెలియరాలేదని సిఐ తెలిపారు. మహిళ మృతి చెంది సుమారు వారం రోజులపై కావడంతో పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉందని తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎక్కడైనా హత్యచేసి ఇక్కడ పడవేసి వెళ్ళారా అన్న కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## మిషన్ ఇంద్రధనుస్సు టీకాల కార్యక్రమం తనిఖీ

జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

కేవి.పల్లె, డిసెంబరు 13 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీలోని సొరకాయలపేట, వగళ్ల గ్రామాల్లో నిర్వహించిన మిషన్ ఇంద్రధనుస్సు వ్యాక్సినేషన్స్‌ను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. వ్యాక్సిన్ నిల్వను, సెషన్ నిర్వహణకు అవసరమైన ఇతర సామగ్రిని రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ అర్హులైన పిల్లలందరికి తప్పని సరిగా టీకాలు అందజేయాలని, నిర్వహణలో ఎలాంటి పొరబాట్లు లేకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి, చంద్ర, సుద, లోకేశ్వరి, రహీనాబేగం, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపి మిథున్‌రెడ్డిని కలసిన మల్లెల పవన్‌కుమార్

నియోజకవర్గంలోని విశేషాలపై ఎంపి మల్లెలతో చర్చ

రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



పార్లమెంటు సభ్యులు, ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని విజయవాడలో మల్లెల పౌండేషన్ వ్యవస్థాపకులు మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లెల పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడలోని ఎంపి మిథున్‌రెడ్డి నివాసంలో స్వయంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల రాజకీయ చరిత్రలపై విశ్లేషంగా చర్చించుకొన్నామన్నారు. రామసముద్రం మండలంలోని రాజకీయ నాడిపై ఎంపి మల్లెలను స్వయంగా విచారించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి నియోజకవర్గంలోని పార్టీని బలోపేతం చేయాలని ఆయనకు సూచించినట్లు పేర్కొన్నారు.

# 15న ఉచిత గుండెవైద్యశిబిరం

మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో టమోటా మార్కెట్‌నందు శుక్రవారం ఉదయం 10గంటలకు ఉచిత గుండెవైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డ్రగ్స్‌తో భవిష్యత్తు అంధకారం

ఆర్డీఓ ఎంఎస్.మురళి




కురబలకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

విద్యార్థులు మారకద్రవ్యాలకు బానిస అయితే భవిష్యత్తు అంధకారం అవుతుందని మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి అన్నారు. బుధవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు వసతి గృహ నిర్వాహకులు, అధ్యాపకులతో మారకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు ఎంతో మంది ఎన్నో విధాలుగా వాటికి అడ్డుకట్ట వేయడానికి అనేక విధాలుగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు మత్తుకు అలవాటు పడితే మరణానికి దారితీస్తాయని తెలిపారు. మారక ద్రవ్యాలను అరికట్టడానికి అందరూ స్పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. మదనపల్లె రూరల్ సిఐ శివాంజనేయులు మాట్లాడుతూ మారక ద్రవ్యాల నివారణకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకొంటున్నప్పటికి అక్రమ మార్గంలో మారక ద్రవ్యాలు సరఫరా అవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని ఆయన కోరారు. మారకద్రవ్యాలపై కళాశాలలో నిరోదక కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, ముదివేడు ఎస్ఐ ముబీన్‌తాజ్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, డీన్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్‌గా యువరాజ్

కురబలకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలోని మిట్స్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అనంతపురం జేఎన్‌టియు బెస్ట్ ప్రిన్సిపాల్ 2023 అవార్డును అందుకొన్నారు. జవహర్‌లాల్‌నెహ్రు టెక్నికల్ యూనివర్శిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ రంగా జనార్ధన్ చేతుల మీదుగా యువరాజ్ ఈ అవార్డును అందుకొన్నారు. ప్రతిభను గుర్తించి ఈ అవార్డును అందుకొన్న యువరాజ్‌ను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయబాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, అధ్యాపకులు అభినందించారు.

## జాతీయ రహదారి కోసం బిజెపి సంతకాల సేకరణ

రామసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :



జాతీయ రహదారికోసం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు క్రిష్ణమూర్తి తెలిపారు. మదనపల్లె–చెంబకూరు, రామసముద్రం మీదుగా ముల్‌బాగల్‌కు జాతీయ రహదారి ప్రజలకు ఎంతో సౌకర్యార్థంగా ఉంటుందని తెలిపారు. ఈ రహదారి వల్ల దాదాపు నాలుగు గంటల ప్రయాణం రెండు గంటల్లో ముగుస్తుందని తెలిపారు. దీంతో పలు గ్రామాల ప్రజలతో సంతకాలు సేకరించి ఢిల్లీ వెళ్ళి సెంట్రల్ మినిష్టర్‌ని కలసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణమూర్తి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

కేవి.పల్లె, డిసెంబరు 13 ప్రభాతవార్తః



మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతి ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం ఎమ్మెల్యేతో పాటు వైసీపీ నాయకులు కలిసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని పేర్కొంటూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి , రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి ఫోటోలతో రూపొందించిన నూతన క్యాలెండర్ చాలా బాగుందని అభినందించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, మండల యువనేత గజ్జల శీనురెడ్డి, రమేష్‌రెడ్డి, పద్మజ, నూర్జహాన్, పొత్తపు సతీష్‌రెడ్డి, సైపుల్లాఖాన్, దాబా బాబు తదితరులు పాల్గొన్నారు.

# అనీమియా వ్యాధిపై అవగాహన సదస్సు

పీలేరు, డిసెంబరు 13 ప్రభాతవార్తః



స్థానియ సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మహిళా సాధికారత విభాగంవారు రాష్ట్ర విద్యా సంచాలకుల వారి ఆదేశాల మేరకు బుధవారం అనీమియా వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తహీనత వల్లే అనేక సమస్యలు మన శరీరంలోకి ప్రవేశించి అవి త్వరగా తగ్గిపోవని తగిన వయస్సు లేకుండా అమ్మాయిల వివాహం చేసుకోరాదన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ నాగవేణి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు రక్తహీనత అంటే ఏమిటి వాటి లక్షణాలు గురించి వాటి నివారణ చర్యలపై పూర్తి అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్త్రీలలో ఎంత శాతం రక్తం ఉండాలి, ఎందువల్ల రక్తహీన కలుగుతుంది. రక్తహీనత నుంచి ఎలా బయటపడాలి అనే అంశాలను పూర్తిగా వివరించారు. ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ మహిళల్లో సాధారణ సమయంలో రక్తస్రావం ఎలా ఉంటుంది. ఎలా ఉంటే హానికరం దాన్ని ఎలా అరికట్టాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని మహిళ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పలు డిమాండ్లపై ధర్నా

పీలేరు, డిసెంబరు 13 ప్రభాతవార్తః



స్థానిక డిపో ఆవరణంలో ఎన్ఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో పలు డిమాండ్లపై కార్మికులు దర్నా నిర్వహించారు. ఉద్యోగులకు ఇవ్వవలసిన ఇంక్రిమెంట్లు, అరియర్సును వెంటనే చెల్లించాలి, గ్యారేజీ ఉద్యోగులకు స్పెషల్ టూల్స్ వెంటనే తెప్పించాలి, మెడికల్ లీవులో ఉన్నవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు జీతం ఇవ్వాలి, ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి,గ్యారేజీ యందు డైనింగ్‌హాల్ ఏర్పాటుచేయాలి, కొత్త బస్సులు వెంటనే తెప్పించాలి, రద్దు చేసిన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలి, గ్యారేజీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని పలు సమస్యలపై డిపో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున కార్మికులు ధర్నా చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీఎస్ఎంరాజు, సీవి.రమణ, సుబ్బరామయ్య, రఘు, రఫీ, సునీల్, హరి, బాలిరెడ్డి తదితర ఆది, రెడ్డెప్ప, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

దువ్వూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో బుధవారం సాయంత్రం అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని స్వామి భక్తులు వైభవంగా నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో గోవింద స్వామి భక్తులు పాల్గొని అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. స్థానిక గంగమ్మ దేవాలయం నుంచి దువ్వూరు పురవీధుల గుండా కేసీ కెనాల్ వద్ద గల వినాయక మందిరం వరకు ఊరేగింపు జరిపారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పాటు శ్రీదేవి, భూదేవి, వెంకటేశ్వర స్వామి, శివపార్వతులను ఊరేగించారు. ఈ సందర్భంగా హైదరాబాదు అయ్యప్ప స్వాములు గీతాలాపన, దువ్వూరు తదితర గ్రామాలకుచెందిన మహిళల కోలాటాలు, మంగళ వాయిద్యాలతో దీపోత్సవం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప పడిపూజ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు చుట్టుపక్కల గ్రామస్థులు గోవింద మాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:

గ్రామీణ తపాల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తపాల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథమూర్తి పేర్కొన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవదిక సమ్మె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా ఉద్యోగులకు పెన్షన్‌తో పాటు అన్ని అలవెన్సులు వర్తింపజేయాలన్నారు. అలాగే గ్రూపు ఇన్సూరెన్స్ 5 లక్షలు గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12, 24, 36 సంవత్సరాలు సర్వీసు గల తపాలా ఉద్యోగులకు ప్రమోషన్లు వర్తింపజేయాలన్నారు. తపాల ఉద్యోగులు సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్‌కు సంబంధం లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తపాల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటరమణ, బీపీఎంలు పవన్‌కుమార్, నితిన్, రంగాద్రిరెడ్డి, బాబు, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రంపతాడులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



పెండ్లిమర్రి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

పెండ్లిమర్రి మండలం రంపతాడు పంచాయతీలో బుధవారం బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కమలాపురం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి మరియు నాయకులతో కలిసి ఆయన ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ పథకాల గురించి వివరించారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, విజయసాధరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్సుకేసు లో సంబంధంలేనివారి ప్రస్తావన శోచనీయం


పీలేరు, డిసెంబరు 13 ప్రభాతవార్తః

బుధవారం కోర్టు ఉత్తర్వులు మేరకు రాయల సుదాకర్‌పై చెక్‌బౌన్సు కేసులో శిక్షపడినట్లు వార్త ప్రచురితం వాస్తవమే ఈవార్తలో పీవీఎస్ లక్ష్మికి, షీ సంస్థకు ఎటువంటి సంబంధం లేదని ఆమెపై వచ్చిన వార్త ప్రచురించడం పట్ల చింతిస్తున్నట్లు రాయల సుధాకర్ తెలిపారు. చెక్‌బౌన్సు కేసులో కోర్టు వారు వెలువరించిన తీర్పు పూర్తిగా రాయలసుధాకర్ మరియు పెస్సీ చలపతిల పరస్పర వ్యవహారం. ఇందులో షీ సంస్థకు గానీ, షీ దివ్యయోగ విద్యాలయంకు గానీ అదేవిధంగా సంస్థ అద్యక్షురాలైనటువంటి డాక్టర్ పీవీఎస్.లక్ష్మీ ఎటువంటి సంబంధం లేదు, పత్రికలో వచ్చిన వార్తకు చింతిస్తున్నాం. డాక్టర్ పీవీయస్ లక్ష్మీ షీ సంస్థ ద్వారా గత 21 సంవత్సరాలుగా నిరుపమానంగా సేవలును అటు యోగా రంగంలో అదేవిధంగా వివిధ సామాజిక సేవలను అందిస్తున్నారు. యోగా రంగంలో ఆమె చేస్తున్న సేవలకు పీలేరు మరియు పరిసర ప్రాంత ప్రజల మన్ననలు అపారమైనవి. సీనియర్ అడ్వకేట్ అయిన డాక్టర్ రాయలసుధాకర్ షీ సంస్థకు కేవలం న్యాయసలహాదారు మాత్రమేఅని గమనించగలరు.

## రోగుల వైద్య సేవలు మరింత విస్తృతం చేయండి

– డీసీహెచ్ఓ డేవిడ్ సుకుమార్

తంబళ్లపల్లె, డిసెంబరు, 13 ప్రభాతవార్త:



తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కొనసాగుతున్న వైద్య సేవలు బాగున్నాయని ఈ సేవలు మరింత విస్తృతం చేయాలని డీసీహెచ్ఓ డేవిడ్ సుకుమార్ మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యకు సూచించారు. బుధవారం ఆయన డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్యతో తంబళ్లపల్లె సీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని రికార్డులు, రోగులు, బాలింతల వార్డులు, పారిశుధ్యం, నీటి సౌకర్యం, విద్యుత్తు, పలు సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో పోస్టుమార్టం నిర్వహణ, ఆసుపత్రి ఆవరణం ఆహ్లాకరంగా ఉండి ఆసుపత్రి దశ దిశ మార్చాలని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజస్వీ, విక్రాంత్‌రెడ్డి, హెడ్‌నర్స్ గ్లోరీ, ఐసీటీసీ చంద్రమోహన్, బాలాజీ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిప్పరు ఢీకొని వ్యక్తి మృతి

పీలేరు, డిసెంబరు 13 ప్రభాతవార్తః

టిప్పరు ఢీకొని వ్యక్తి మతిచెందిన సంఘటన పీలేరు పట్టణంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది,. వివరాలు పీలేరు పట్టణం పాత మసీదు వీధికి చెందిన ఏకాంబరం (65) స్థానిక వినాయకస్వామి ఆలయం వద్ద రోడ్డు దాటుతుండగా దామలచెరువు నుంచి కదిరికి వెలుతున్న టిప్పరు లారీ ఢీకొన్న ప్రమాదంలో ఏకాంబరం అక్కడికక్కడే మతిచెందాడు, ఏకాంబరం పీలేరు పట్టణంలోని ప్రకాశం రోడ్డులో బార్‌బర్ షాపు నిర్వహించి జీవనం సాగించేవాడు. ఎస్సై నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పుల్లంపేటలో బ్లీచింగ్

పుల్లంపేట, డిసెంబరు 13 ప్రభాతవార్త

పుల్లంపేట గ్రామ పంచాయతిలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో పురవీధుల్లో బ్లీచింగ్ చల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో నీరు నిలబడి దోమలు విజృంభించడంతో నీరు నిలబడిన ప్రాంతాల్లోను, మరికొన్నిచోట్ల ప్రధాన కూడళ్లలో, చెత్తా చెదారం ఉన్న ప్రదేశాల్లో పంచాయతి కార్యదర్శి పెంచలయ్యతో కలిసి బ్లీచింగ్ చల్లే కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

– రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా



రాయచోటి రూరల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడుటీ అమలు చేయాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచి ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నీ చెల్లించాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎస్టీయూ) అనుబంధ సంఘాల లీడర్లు భాగ్యలక్ష్మి ఖాజాబీ, బంగారు పాప, సిద్దమ్మ, విజయమ్మ తదితరులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు అమలు చేయాలని కోరినా ప్రభుత్వ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చూపకపోవడంతో సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. పనిభారం, వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం చేసే వరకు సమ్మె ఆపే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాయచోటి మున్సిపాలిటీతో పాటు రాయచోటి, సంబేపల్లె, చిన్నమండెం మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలి



దువ్వూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతా శిశు మరణాలు తగ్గించేందుకు అలాగే పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పథకాలను మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారని అలాకాకుండా ఇప్పుడే ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెంచడం లేదని, ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని 62 సంవత్సరాలకు పెంచాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రిలో జగనన్నకు చెబుదాం

పెండ్లిమర్రి, డిసెంబరు 13, ప్రభాతవార్త:



జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జేసీ గణేష్‌కుమార్ పాల్గొని ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే మండలంలోని సచివాలయాలకు వెళ్లి అక్కడ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

– టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి



కడప వైద్యవిభాగం, డిసెంబరు, 13 ప్రభాతవార్త:

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి అన్నారు. బుధవారం 2వ డివిజన్ నాయకులు ఎద్దుల శంకర్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీ తరుపున బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి మాధవిరెడ్డి, సుంకర శ్రీనివాస్‌లు మాట్లాడుతూ సీఎం జగన్ నాలుగున్నర సంవత్సర కాలంలో అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. జనసేన, టీడీపీ పొత్తుతో రాష్ట్రంలో విజయఢంక మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అదిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి మల్‌రెడ్డి అంత్యక్రియలు



మొలకలచెరువు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

మండలంలోని పాత మొలకలచెరువుకు చెందిన మంత్రి మల్‌రెడ్డి మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థీవ దేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన అంత్యక్రియల్లో జిల్లాలోని వివిధ మండలాలతో పాటు తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని పలువురు నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన అల్లుడు పారిశ్రామిక వేత్త దాసరిపల్లి జయచంద్రారెడ్డితో పాటు నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు పర్వీన్‌తాజ్, మాజీ వైస్ ఎంపిపి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవీంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి మంత్రి ప్రసాద్‌రెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, టిడిపి మండల పార్టీ కన్వీనర్ పాలగిరి సిద్దా, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిడిపి, వైసిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌నగర్‌లో రాములగుడికి భూమిపూజ



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగట్టుపోడు వైఎస్ఆర్‌నగర్‌లో బుధవారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు రాములవారి గుడికి భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు పూజా కార్యక్రమానికి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రామిరెడ్డి ధ్వజారెడ్డిలను మేళతాళాలతో పూలు జల్లుకుంటూ ఘనంగా స్వాగతం పలికారు. ఎంతోకాలంగా రాములవారి గుడికి పూజా పురస్కారాలు చేయాలనే ఉద్ధేశ్యంతో ఎట్టకేలకు బుధవారంతో ఆ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపి, సుధాకర్‌రాజు, మల్లి, రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార నిమిత్తం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలోనూ వైసీపీ యువజన నాయకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పదో వార్డు కౌన్సిలర్ గౌస్‌ఖాన్ కుమారుడు ఫిర్దోజ్‌ఖాన్ చేపట్టనున్న బైకు యాత్రను మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిపి శ్రీకాంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీపై అభిమానంతోనూ సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్న ధ్యేయంతో ఫిర్దోజ్‌ఖాన్ రాష్ట్ర వ్యాప్తంగా బైక్ యాత్ర చేపట్టాలనుకోవడం అభినందనీయమన్నారు. జగనన్న 90% పైగా ఇచ్చిన హామీలను నెరవేర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆసీఫ్, అలీఖాన్, జాకీర్, షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, జానం రవీంద్ర యాదవ్, రియాజ్, నాసీర్, వసంత, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి

బ్రహ్మంగారిమఠం ,డిసెంబర్13 ప్రభాతవార్త :

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మద్ధతుతో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడుగుతున్నామే తప్ప ఎలాంటి కోరికలు కోరడం లేదన్నారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణలో నాణ్యమైన వస్తువులు అందించి లబ్ధిదారులకు న్యాయం చేయడంతో వంట గ్యాస్, కూరగాయలు ఇత ర ఖర్చులు తమ జీతాల నుంచే పెడుతున్నామని సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ను రద్దు చేసి అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా పెట్టాలని, తమకు రావలసిన టీఏ, డిఎ బిల్లులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, ఐసీడీఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్‌చేశారు.కార్యకమ్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు అనురాధ , మంజుల,అన్నపూర్ణ, శ్రీదేవి, లత, ప్రభావతి, ఎస్ఎఫ్ఐ నాయకులు గండి సునీల్‌కుమార్, రాజశేఖర్, సీఐటీయూ నాయకులు భాస్కర్ పెద్ద సంఖ్యలో అంగనా వ్డీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ సమస్యల పరిష్కారానికై ఛలో కలెక్టరేట్

పోరుమామిళ్ల ,డిసెంబర్13 ప్రభాతవార్త :



ఆశ కార్యకర్తలు సమస్యలు పరిష్కరించి వారి వేతనాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు, రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ విషయమై బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ సూపర్ వైజర్‌కు వినతిప త్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పనిభారం అధికంగా ఉందని, దాదాపు 24 రిజిష్టర్ల పని ఒత్తిడితో సతమతమవుతున్నారని అలాగే క్యాన్సర్, దగ్గు, జలుబు, ఎయిడ్స్ తదితర బాధితుల గళ్ళను వారే ఆసుపత్రికి తీసుకుని పోయి ల్యాబ్ కు చేరవేసి మరళా వారే రిపోర్టు తీసుకు రావాల్సిన దుస్థితిలో ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఆశ వర్కలపై పనిభారం పెంచి, జీతంమాత్రం రెండు దఫాలుగా అందజేయడం సిగ్గుచేటన్నారు.క్షయవ్యాధిపై వీరు సర్వే చేసినందుకు డబ్బులు ఇంకా పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన ఆశ, ఏఎన్‌లను రెగ్యులు చేసి కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం గురు, శుక్రవారాలలో నిర్వహించే ధర్నాకు ఆశవర్కర్లందరూ హజరు కావాలన్నారు.ఈ కార్యకమ్రంలో సీఐటీయూ పోరుమామిళ్ల మండల నాయకులు బొజ్జా చిన్నయ్య, ఆశర్కర్ల మండల నాయకురాలు ఆదిలక్షుమ్మ, మాబుచాన్, లక్ష్మిదేవి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి సాయం అందించి ఆదుకోండి

– గోపగుడిపల్లి రైతులు కేంద్రం వద్ద ఆవేదన

– కరవు బృందానికి రైతులు, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌తో కలిసి విన్నవించిన ఎమ్మెల్యే



రామాపురం, డిసెంబరు 13, ప్రభాతవార్త:

ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులను ఎప్పుడూ చూడలేదు. విత్తనం నాటిన నాటి నుంచి వర్షం జాడలేదు. అర కొర పెట్టిన పంటలను నిలువునా ఎండిపోయాయి. రైతులను ఆదుకోవాలని మండలంలోని గోపగుడిపల్లె గ్రామ సచివాలయంలో పర్యటించిన కేంద్ర కరవు బృందానికి రైతఉలతో కలిసి జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కరువు బృందానికి విన్నవించారు. మండలంలోని గోపగుడిపల్లె సచివాలయంలో బుధవారం కేంద్ర కరువు బృందం సభ్యులు పొన్నుస్వామి, మహేష్‌కుమార్, కైలాస్ సంకళాల బృందం తిలకించారు. అనంతరం కేంద్ర కరవు బృందం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా రైతులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మండలంలో నెలకొన్న కరవు పరిస్థితులు తెలిసి ఫోటోల ద్వారా వివరించారు. వర్షపాత నివేదికలను వివరించారు. గోపగుడిపల్లికి చెందిన రైతులు లక్ష్మీనారాయణ, నరసింహరాజు, అచ్చిరాజులు తాము పండించిన వేరుశనగ, వరి పంటలతో తీవ్రంగా నష్టపోయిన విధానాన్ని బృందానికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రభుత్వాలు స్పందించి కరువు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి కోరారు. ఇటీవల వచ్చిన తుపాను ప్రభావం కూడా నియోజకవర్గంలో ప్రభావం చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, జిల్లా అధికారులు సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు మౌలాలీ, తహసీల్దారు అరవింద్ కిశోర్, ఆర్ఐ రవికుమార్,ఏవో నాగమణి, హెచ్ఓ నాగమణి, ముంగర సుబ్బయ్య, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలి

మాజీ ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు ,డిసెంబర్13 ప్రభాతవార్త :

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పోరుమామిళ్ల మండలంలో 13 నుంచి 23వ తేదివరకు కార్యక్రమాలు జరగుతాయని, ఇందులో భాగంగా బుధవారం పుల్లివీడుకు చేరుకున్న సంకల్పయాత్రనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు తమవేనంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మోసగిస్తోందన్నారు. ప్రజలకు తెలియాల్సిన పథకాలు చాలా ఉన్నాయని వాటిని తెలిపి వారి అర్థికాభివృద్ధికి తోడ్పడమే ఈ యాత్రయొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఉజ్వల పథకం కింద పేదవారికి గ్యాస్ పంపిణీ, చేయడం జరుగుతుందని దీనిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్‌వైస్ ప్రెసిడెంట్ పండరి, కిసాన్‌మోర్చానాయకులు రమణారెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీకే దక్కుతుంది

– ఎమ్మెల్యే చింతల

కలికిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని టి.సంద్రవారిపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై కరపత్రాలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ ఇలాగే కొనసాగాలంటే జరగబోయే ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్లు వేంపల్లె ఖాదర్‌బాషా, శాంతమ్మ, విశ్వనాథ్, సంద్రవారిపల్లె ఎంపీటీసీ సాహిరా, వైసీపీ నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, శివయోగి శివాజీ, వైసీపీ సీనియర్ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, ఎంపీడీవో గంగయ్య, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శి రేఖ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చక్రపాణి, పంచాయతీరాజ్ ఏఈ అబీద్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఏఎన్ఎం జయంతి, కలికిరి మండలం వైసీపీ మైనార్టీ యువనాయకుడు వేంపల్లె బావాజీ, కలికిరి మండలం వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మధు, కలికిరి మండలం సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రకాష్, సచివాలయ సిబ్బంది, కలికిరి ఇన్‌ఛార్జి ఎస్సై కృష్ణయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు గెలుపే ధ్యేయంగా బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

– టీడీపీ సీనియర్ నాయకులు


కడప వైద్యవిభాగం, డిసెంబరు 13, ప్రభాతవార్త:



కడప నగరంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రెండు నెలలుగా భారీ జన సమీకరణతో గడప గడపకు వెళ్లి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నామని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్‌లు పేర్కొన్నారు. బుధవారం 22వ డివిజన్‌లో వారు పర్యటించి చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు 13వ డివిజన్ ఇన్‌ఛార్జి బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కడప నగర తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, పల్లె సుధాకర్‌రెడ్డి, 6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ల శివ, కడప నగర ఉపాధ్యక్షులు మరియు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, ప్రముఖ మత గురువు అబ్దుల్లా, కడప తెదేపా యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త :

గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని తట్టివారిపల్లె సచివాలయ పరిధి వెంకప్పకోట, తురకపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాల నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకువెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం అనేక పథకాలను నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వల్ల ప్రజలు నేరుగా కలుసుకొని వారి సమస్యలను వినడంతో సమస్యలు పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, తహశీల్దార్ మహబూబ్‌చాంద్, హౌసింగ్ ఏఈ దీన్‌దయాల్, పార్టీ కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, నాయకులు తట్టి శ్రీనివాసులురెడ్డి, సిద్దల వేమారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. మున్సిపాలిటి పరిధిలోని సొసైటి కాలనీలో వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి జెండావిష్కరణ చేశారు.

## ఓటమి భయంతోనే దొంగ ఓట్లు చేరుస్తున్నారు

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



పీలేరు, డిసెంబరు 13 ప్రభాతవార్తః 2024

ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైఎస్సార్ సీపీ నాయకులు దొంగ ఓటర్లను చేరుస్తున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పీలేరులోని లక్ష్మీపురం, ఎర్రం రెడ్డి గుట్ట ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడుతూ బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. ఈసందర్భంగాఈ మాజీ ఎంపీపీ జగన్ నరసారెడ్డి స్వగహంలో కిశోర్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహిచి మాట్లాడారు. పథకాలతో గెలుస్తామని బీరాలు పలుకుతున్న వైకాపా నాయకులకు ఓటమి భయంతో వక్రమార్గాల వైపు దష్టి మల్లించారు. జిల్లాలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ప్రత్యేక వ్యక్తులను నియమించి దొంగ ఓట్లను చేరుస్తున్నారని తెదేపా చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించకుండా వైకాపా ఇచ్చిన తొలగింపు ఓట్లను ఏకపక్షంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. ఒత్తిళ్లకు లొంగి తెదేపా సానుభూతిపరుల ఓట్లను తొలగించే అధికారులపై హైకోర్టులో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలే ఉన్నందున కలెక్టర్ వైకాపా ఇచ్చిన ఫారం–6 దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించేలా తహశీల్దారులను ఆదేశించాలని కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు. వైకాపా వాళ్ల ఎలాంటి రికార్డులు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన ఇప్పటికే రెవెన్యూ వారు పెట్టిన హెచ్చరిక బోర్డులను సైతం తొలగించి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని వీటిపై కూడా జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. ఈసమావేశంలో తెదేపా నాయకులు కోటపల్లె బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డిబాషా, పురం రామమూర్తి, అమర్నాథ్‌రెడ్డి, శ్రీనాథరెడ్డి, లక్ష్మీకర, రెడ్డెప్పరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, షౌకత్, జనసేన నాయకులు కలప రవి పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యానికి మిల్లెట్లు తప్పనిసరి

బద్వేలు ,డిసెంబర్13 ప్రభాతవార్త :



ప్రస్తుత రోజులలో మనం తింటున్న ఆహారం కల్తీ మరియు తక్కువ శక్తితో కూడుకున్నదని ఇలాంటి ఆహారంతో రోగనిరోధక శక్తి తగి ప్రజలు త్వరగా వ్యాధుల భారీనపడే అవకాశం ఉందని పద్మావతి హాస్పిటల్ గైనకాలజిస్ట్ పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక ఫాతిమా పాఠశలలో నిర్వహించిన మిల్లెట్స్‌ఫుడ్ ఫెస్టివల్ మరియు డైనమిక్ లైఫ్ స్టైల్ పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ మన పూర్వీకులు నేటికి బలంగా ఉండి వారి పని వారు చేసుకుంటున్నారంటే వారు ఆ కాలంలో తీసుకున్న ముఖ్య ఆహారమైన రాగులు, కొర్రలు ,వరిగెలు, రాగులు, గోధుమలు, ఓట్స్, అండు కొర్రలు, ఊదలు , ఉలవలు వంటి వి తినే వారని తెలియజేశారు. కానీ నేటితరం విద్యార్థులు ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటుపడి తమ ఆరోగ్యాన్ని తామే చేతులారా నాశనం చేసుకుంటున్నారనే విషయామిన్ని గమనించాలన్నారు. ఈ పాతకాలపు ఆహారపు అలవాట్లను తిరిగి అనుసరిస్తూ ఐక్య రాజ్య సమితి 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిందన్నారు. మ్యాక్స్ స్పీడ్ ఎడ్యుకేషన్ గ్రూప్‌లో శిక్షణ పొందుతున్న 4 వేల మంది విద్యార్థులు ఈ మిల్లెట్ల యొక్క ప్రాముఖ్యతను ప్రచారం కల్పించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి తాను హాజరు కవడం ఎంతో సంతోషంగా ఉందని, అలాగే విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో ఎన్నో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు . క్రమశిక్షణ, ఏకాగ్రత, క్యారక్టర్ వంటి అంశాలపై లైఫ్‌కోచ్ నిపుణులు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అలాగే విద్యార్థులు అవుట్ డోర్ గేమ్స్‌తో పాటు న్యూస్ పేపర్లు, పుస్తకాలు చదవడం, పెద్దవారితో కథలు చెప్పించుకోవడం, పెయింట్ వంటి స్కిల్స్ తప్పక పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యకమ్రంలో హానరబుల్ చీఫ్ గెస్ట్ సిస్టర్ థెరిస్సా, మ్యాక్స్ స్పీడ్ సంస్థల సిఈవో అశోక్‌కుమార్‌రెడ్డి, సిఎండీ సూర్య , బ్రాంచ్ , హెడ్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో సమస్యలు లేకుండా సహకరించండి

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రతి గడపలో నన్ను నమ్ముకున్న ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికార యంత్రాంగం సహకరించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఇప్పటికే అధికార యంత్రాంగం సహకరించిందని ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి సారించడానికే ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇప్పటికే పలు మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం విజయవంతమైందని తంబళ్లపల్లె సైతం ఈ కార్యక్రమానికి ప్రజలు తరలిరావడం హర్షణీయమని ప్రతి సమస్యను సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా మీరిచ్చిన ఈ అవకాశంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి వైపు తీసుకువెళ్లానని తంబళ్లపల్లెను మరింత అభివృద్ధి చేసి సమస్యలే లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని అందుకు ప్రజలు తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండలం నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరై మదనపల్లి ఆర్డీవో మురళీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, డీఎల్‌డీవో లక్ష్మీపతిల నేతృత్వంలో ప్రజలిచ్చిన సమస్యలపై శాఖల వారీగా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. మరికొన్ని సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మొత్తం 90 సమస్యలు రాగా అందులో రెవెన్యూ 39 సమస్యలు, పంచాయతీరాజ్ 15, విద్యుత్తు, హౌసింగ్ 14, ఆరోగ్యం 5,, ఉపాధి హామీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ తదితర 22 సమస్యలు వచ్చినట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మురళీ మాట్లాడుతూ అధికార యంత్రాంగం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో ఎనిర్లక్ష్యం వహించకుండా పరిష్కరించాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యల పరిష్కారంలో జిల్లా స్థాయి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.